# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 15-09-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ఆర్థిక అసమానతలు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**
2. **దేశాభివృద్ధిలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు డి. పురంధేశ్వరి అన్నారు.**
3. **పేదల ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.**
4. **డీఎస్సీలో తుది ఫలితాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ విడుదల చేశారు.**
5. **ప్రజాస్వామ్య విలువల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈరోజు అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం నిర్వహిస్తున్నారు.**

=========================

ఆర్థిక అసమానతలు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 4వ కలెక్టర్ల సదస్సు ఈరోజు ప్రారంభమైంది. ఈ సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, సమాజంలోని అన్ని ప్రాంతాల్లోనూ అవకాశాలు రావాలని, అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు వికసిత భారత్ 2047 కు అనుగుణంగా స్వర్ణాంధ్ర 2047ను రూపొందించామని ముఖ్యమంత్రి తెలియజేస్తూ,

వాయిస్ 35 సెకన్లు

-------------------------

దేశాభివృద్ధిలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు డి. పురంధేశ్వరి అన్నారు. తిరుపతిలో జరుగుతున్న జాతీయ మహిళా సాధికారత సదస్సు రెండవరోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా రాష్ట్రంలో మహిళల ఉపాధికి అవకాశాలు పెరిగాయన్నారు. ప్రతీ రాష్ట్రంలోనూ మహిళా సాధికారత కమిటీలు ఏర్పడాలని ఆమె తెలిపారు.

-------------------------

పేదల ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో 83 మందికి 32 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి– సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి నిన్న అందజేశారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ, పేదలకు వైద్య సహాయంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామని చెప్పారు. సంవత్సర కాలంలో ఒక్క పాలకొల్లు నియోజకవర్గంలోనే ఆరు కోట్ల 88 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశామని మంత్రి తెలిపారు.

------------------------------

ప్రజాసేవ, సుపరిపాలనకు ప్రాధాన్యమిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. సేవా పర్వ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు అంశాలపై ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ పై కథనాన్ని ఇప్పుడు విందాం..

వాయిస్ ఓవర్ (2:10 సెకన్లు)

------------------------------

ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను డీఎస్సీ ద్వారా అత్యంత పారదర్శకంగా 150 రోజుల్లో పూర్తిచేసి అభ్యర్థుల తుది జాబితాను సిద్ధం చేశామని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ పేర్కొన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో పాఠశాల విద్యా శాఖ సంచాలకులు విజయరామరాజుతో కలిసి డీఎస్సీ తుది జాబితాను ఈ రోజు విడుదల చేశారు. ఈ సందర్భంగా కోన శశిధర్ పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ ... 33 సెకన్లు

ఇలా ఉండగా డీఎస్సీలో తుది ఫలితాల జాబితాకు ఎంపికైన అభ్యర్థులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు.

------------------------------

వైయస్సార్ కడప జిల్లా నూతన పోలీసు సూపరింటెండెంట్ –ఎస్పీగా నచికేత్ విశ్వనాథ్ షెల్కే ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. కడపలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. అసాంఘిక కార్యక్రమాల కట్టడితో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేస్తానని తెలిపారు.

------------------------------

వస్తు సేవల పన్ను–జీఎస్టీపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థకు దోహపడుతున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ తొలగింపు, వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ తగ్గింపు వంటివి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన స్థానికుడు జి.సింగయ్య యాదవ్ తెలియజేస్తూ,

వాయిస్ 28 సెకన్లు

------------------------------